



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పతాకావిష్కరణ చేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా రమేష్**





**కొత్తగూడెం, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తమ్మిశెట్టి రమేష్ ఇంటి వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా రమేష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో కూర శ్రీధర్ ఆధ్వర్యంలో వారి వ్యాపార సముదాయం ముందు, జిల్లా అధ్యక్షులు దారా రమేష్ చేత జాతీయ పతాకవిష్కరణ చేయడం జరిగింది. అలాగే స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గరలో కల పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి నేతాజీ మార్కెట్‌లో నేతాజీ వ్యాయామశాల నందు, స్వాతంత్ర సమరయోధులు నేత సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిలర్పించారు.








## ఎస్‌బిఐ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కొత్తగూడెం, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**

ఎస్‌బిఐ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించడంతో పాటు, సేవా కార్యక్రమాలలో ముందుంటారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సెక్రటరీ కే శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ కొత్తగూడెం యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారిచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సిబ్బందితో పాటు వినియోగదారులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రీజినల్ సెక్రటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో రక్తదాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎం సత్యనారాయణ, ఎల్.డి.ఎం రాంరెడ్డి, చీఫ్ మేనేజర్లు రమేష్, ఇజాజ్, శ్రీనివాస్, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎస్పీ రోహిత్ రాజ్ జన్మదిన వేడుకలు

**250 మందికి అన్నదానం చేసిన 'లక్ష్మి స్పోర్ట్' శ్యామ్**

**కొత్తగూడెం, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ పుట్టిన రోజు వేడుకలు గురువారం కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా 'లక్ష్మి స్పోర్ట్' అధినేత, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ పుదరి శ్యామ్ కుమార్ కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంగణం, అంబేద్కర్ సెంటర్‌లో దాదాపు 250 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల కాపాడడంలో ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. రాబోవు కాలంలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఎండి. మజ్హార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన నాగా సీతారాములు

**కొత్తగూడెం, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**



ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన బహిరంగ సభకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ళ మురళి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబీసీ నాయకులు వెంకట్ యాదవ్, గోబ్రియా నాయక్, మంగీలాల్, మత్రూ తదితరులతో కలిసి వెళ్లారు.

**సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన నాగా సీతారాములు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం పూసుగూడెం లో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను రైతాంగానికి అంకితం చేయడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి హెలిపాడ్ వద్ద టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శాలువాతో సన్మానం చేసి పుష్పగుచం అందించి ఘన స్వాగతం పలికారు.